
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
శనివారం 27 జనవరి 2024



కార్మిక, ధార్మిక క్షేత్రాలుగా అభివృద్ధి



ప్రసంగిస్తున్న కలెక్టర్

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న కలెక్టర్



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



విద్యార్థులకు నోట్ బుక్‌లను అందజేస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

- పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- అభయహస్తం దరఖాస్తులు 1.92 లక్షలు
- ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం
- మహాశివరాత్రికి ఏర్పాట్లు
- కలెక్టర్ అనురాగ్ జయంతి
- ఘనంగా గణతంత్ర వేడుకలు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

జిల్లా కేంద్రం సిరిసిల్లను, దక్షిణ కాశీ, వేములవాడను కార్మిక, ధార్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత్‌ను నిలిపేందుకు అంబేద్కర్ సారథ్యంలో 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకున్నామన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ వేత్తలకు జోహార్లు అర్పిస్తున్నట్లు చెప్పారు. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల్లో పరిశుభ్రత పచ్చదనం పెంపునకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా గత సంవత్సరం నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిల్లాకు ఫైవ్ స్టార్ రేటింగ్ లభించిందన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు, పారిశుధ్య సిబ్బంది కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగితే పల్లెల్లో పచ్చదనం పెరుగుతుందని, ప్రజారోగ్యం బాగుపడుతుందని అన్నారు. సిరిసిల్లతోపాటు ధార్మిక క్షేత్రమైన వేములవాడ అధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. సిరిసిల్ల పట్టణ ఓడీఎఫ్ ప్లస్‌ప్లస్ పట్టణంగా జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. వేములవాడలో మహాశివరాత్రి వేడుకలను భక్తులు మెచ్చేలా నేత్ర పర్వంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

పారదర్శకంగా శాసనసభ ఎన్నికలు

అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమాలు ప్రభావవంతంగా నిర్వహించడంతో సిరిసిల్ల నియోజకవర్గంలో 77 శాతం, వేములవాడలో 78.42 శాతం ఓటింగ్ నమోదైందన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామమైన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

● ప్రతిష్ఠాత్మకంగా ఆరు గ్యారెంటీల అమలు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, ప్రజా ప్రభుత్వం కొలువైన నెల రోజుల్లోనే అభయ హస్తం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అన్నారు. ఇందులో భాగంగానే మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యంలో సిరిసిల్ల, వేములవాడ డిపోల పరిధిలో 20.5 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారన్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సహాయాన్ని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సహాయం రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే కూలీలకు ఏటా రూ.12 వేల సహాయాన్ని ప్రభుత్వం అందించనుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వాడుకునే పేద కుటుంబాలకు ఉచితంగా విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం పంపిణీ, చేయూత పథకం కింద అర్హులైన వారికి రూ.4 వేల చొప్పున పింఛన్లు, దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున పింఛన్లు, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డును అందించేందుకు ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లాలో లక్షా 92వేల 544 దరఖాస్తులు వచ్చాయని, వాటిని కంప్యూటరీకరణ చేశామని అన్నారు.

● ప్రజాసమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని, హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజా భవన్‌లో మంగళ, శుక్రవారాల్లో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తోందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణిని జిల్లాలో మరింత పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జవాబుదారీతనం, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు, ప్రజావాణి, అర్జీల గుణాత్మక పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.

● రాజీలేకుండా శాంతి భద్రతల పరిరక్షణ

శాంతి, సామరస్యం వెల్లువిరిసిన సమాజంలో మాత్రమే వికాసం సాధ్యమని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శనంలో అన్ని రంగాల్లో ధార్మిక, కార్మిక కర్షక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభావవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, ఎస్పీ అఖిల్‌మహాజన్, ట్రెయినీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో 'మిషన్ 80' పైలట్ ప్రాజెక్ట్

జిల్లాలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రితోపాటు ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల సంఖ్యను 80 శాతానికి పెంచాలన్న లక్ష్యంగా మిషన్ 80 పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో 54 శాతం మాత్రమే ప్రసవాలు జరిగాయని, డిసెంబరు నాటికి 80 శాతం లక్ష్యానికి చేరుకున్నామని అన్నారు. జిల్లా ఆస్పత్రి, ఏరియా ఆస్పత్రికి వచ్చే గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలు త్వరితగతిన అందేలా మాతృసేవా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫిజియోథెరపీ సేవలను అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ల సమర్థ నిర్వహణ, శస్త్ర చికిత్సల్లో పురోగతికి కేంద్ర ప్రభుత్వ లక్ష్య అవార్డు లభించిందన్నారు. రోగులకు, మెరుగైన సేవలకు గుర్తింపుగా కాయకల్ప కమాండేషన్ అవార్డు లభించినట్లు చెప్పారు. వేములవాడ ఏరియా ఆస్పత్రి పనితీరుకు గుర్తింపుగా గడిచిన రెండు సంవత్సరాలుగా కాయకల్ప అవార్డు వచ్చిందన్నారు. జిల్లాలోని ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్‌క్వాష్ సర్టిఫికెట్లు లభించాయన్నారు. మౌలిక సదుపాయాలు, మరింత మెరుగైన వైద్య సేవలు అందించే సౌలభ్యం కలుగుతుందన్నారు.

రక్తదానంతో ప్రాణాన్ని నిలబెట్టవచ్చు



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ

ఇల్లంతకుంట, జనవరి 26: రక్తదానంతో ఇతరుల ప్రాణాన్ని నిలబెట్టవచ్చని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వైశ్యభవనంలో శుక్రవారం రమణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తహసీల్దార్ జావెద్ అహమ్మద్, ఎంపీడీవో మీర్జా, ఎస్సై సుధాకర్, ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, శ్రీలతరెడ్డి, లక్ష్మి, పద్మ, ఎల్లవ్వ, వజ్రవ్వ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ సిరిసిల్ల అంబాసిడర్‌గా మారాలి

సిరిసిల్ల రూరల్, జనవరి 26 : మరమగ్గాలపై తయారైన వస్త్రాల కోసం ఫోల్డింగ్ మిషన్‌ను తయారు చేసిన విద్యార్థి హేమంత్ సిరిసిల్ల అంబాసిడర్‌గా మారాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో శుక్రవారం పట్టణంలోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి హేమంత్ తయారు చేసిన ఫోల్డింగ్ మిషన్‌ను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించి సన్మానించారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడుదాం

ఇల్లంతకుంట, జనవరి 26: అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదామని సర్పంచ్ గొడిశెల జితేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం చుట్టూ సొంత ఖర్చులతో నిర్మించిన రేలింగ్‌ను శుక్రవారం ప్రారంభించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తడకపెల్లి భూమయ్య, ఉపసర్పంచ్ కుమార్, ప్యాక్స్ డైరెక్టర్ వసంత నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో వివాదం

సిరిసిల్ల టౌన్, జనవరి 26:సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ వద్ద శుక్రవారం గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరణలో వివాదం చేటు చేసుకుంది. మాజీ చైర్మన్ గాజుల నారాయణ ముగ్గురు సంతానంపై కొందరు కోర్టుకు వెళ్లగా నారాయణ కోర్టు నుంచి స్టే తీసుకొచ్చారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్‌పై వివాదం కోర్టులో ఉండగా బ్యాంక్ ఎదుట జాతీయ జెండా ఆవిష్కరణకు ప్రయత్నించడంతో బ్యాంక్ వైస్ చైర్మన్ గడ్డం విఠల్, డైరెక్టర్లు, మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అడ్డుకున్నారు. అనంతరం బ్యాంక్ వైస్ చైర్మన్ గడ్డం విఠల్ జాతీయ జెండాను తిరగేసి ఎగురవేయడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాలకవర్గం తీరుపై ఆగ్రహం

గంభీరావుపేట, జనవరి 26: గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించక పోవడంతో స్థానిక అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పాలక వర్గం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక వర్గం లేదా పంచాయతీ అధికారులు ప్రొటోకాల్ ప్రకారమైన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయక పోవడం మహనీయుడిని అవమానించినట్లేనని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సంఘం నాయకులు ఉన్నారు.

● జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై సర్పంచ్ శెట్టి మహేశ్వరీ వివరణ ఇచ్చారు. ఏటా స్థానిక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేస్తారని, ఈ సారి కూడా వారే నిర్వహిస్తారని అనుకున్నామని పేర్కొన్నారు. కానీ వారు నిర్వహించలేదని, పొరపాటుకు చింతిస్తున్నామని తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

చందుర్తి, జనవరి 26 : యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతపురి బాలు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచ్ నేతికుంట జలపతి, ఉప సర్పంచ్ రాంరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం

ముస్తాబాద్, జనవరి 26: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ఎంపీపీ జనగామ శరత్‌రావు శుక్రవారం ప్రారంభించారు. జడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ సుమతి, మండల కోఆప్షన్ మెంబర్ షాదుల్‌పాషా, ఎంపీటీసీ మంజుల, వార్డు మెంబర్‌లు పాల్గొన్నారు.

కవులు, రచయితలు సమాజానికి మార్గదర్శకులు



సిరిసిల్లలో కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆదిశ్రీనివాస్

సిరిసిల్ల రూరల్, జనవరి 26 : సమాజానికి కవులు, రచయితలు మార్గదర్శకులుగా మారి సరైన మార్గంలో నడిపిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల జిల్లా గంథ్రాలయంలో శుక్రవారం తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల నిర్బంధం నుంచి తెలంగాణకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని, ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజల అకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షుడు జూకంటి జగన్నాథం మాట్లాడుతూ 1850 సంవత్సరంలో జనవరి 26న గణతంత్ర దినోత్సవం ఏర్పడిందన్నారు. పార్టీ నియోజవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంగళ నాగరాజు, ప్రధాన కార్యదర్శి వీరగోని చైతన్యగౌడ్, పాకాల శంకర్‌గౌడ్, అడెపు లక్ష్మణ్, నాగిళ్ల రమేష్, బుర్క గోపాల్, అలేఖ్య, ఈడెపు సౌవ్య, శోభారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: ప్రతీ ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు లింగారెడ్డి, ప్రభాకర్, కనకరాజు, ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలి



బహుమతి అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

సిరిసిల్ల క్రైం, జనవరి 26: విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులకు శుక్రవారం జిల్లా కోర్టులో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావాలు పెంపొందుతాయన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్, కార్యదర్శి అనిల్‌కుమార్, క్రీడల కార్యదర్శి గుడ్ల కిషన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం

సిరిసిల్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయ భవనం వద్ద సిరిసిల్ల నియోజకవర్గ పార్టీ సర్వసభ్య సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామరావు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని కమిటీల సభ్యులు, సాధారణ, క్రియా శీలక సభ్యులు సమావేశానికి హాజరయ్యేలా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సిరిసిల్ల పట్టన అధ్యక్షుడు జిందం చక్రపాణి, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, జనవరి 26: సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు బండ్ అండ్ పార్క్‌లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఈ వేడుకలను జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, కలెక్టర్ అనురాగ్‌జయంతి ప్రారంభించారు. విద్యార్థుల నృత్యాలు, పాటలు అకట్టుకున్నాయి. సరస్వతి శిశుమందిర్, టీఎస్ఎంఎస్ షైనార్టీ స్కూల్, జడ్పీ హెచ్ఎస్ వీర్నపల్లి, కేజీబీవీ వేములవాడ, రెయిన్‌బో హైస్కూల్, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ బద్దెనపల్లి, జడ్పీహెచ్ఎస్ శివనగర్, కేంద్రీయ విద్యాలయం, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల, సెలెస్టియల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు దేశ భక్తి గీతాలు, జానపద గేయాలు, పర్యావరణంపై అవగాహన కల్పించే తెలంగాణ బోనాలు, దైవ భక్తిపాటలతో హోరెత్తించారు.

మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్

గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్‌లో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ గౌతమి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి వంటకాలను రుచి చూశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సాయి ఏర్పాటు చేసిన నాణేల పదర్శన ఆకట్టుకుంది. ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అయాజ్ తదితరులు పాల్గొన్నారు.



వంటకాలను పరిశీలిస్తున్న జడ్పీ చైర్ పర్సన్, కలెక్టర్

స్వచ్ఛత సేవలకు సెలవేది?



సిరిసిల్లలో చెత్తను సేకరిస్తున్న కార్మికులు

సిరిసిల్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు సంబరాల్లో ఉంటే స్వచ్ఛతను అందిస్తున్న బల్దియా కార్మికులు మాత్రం ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంలోనే మునిగిపోయారు. శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్మికులు ట్రాక్టర్లతో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తూ కనిపించారు. ఇది చూసిన స్థానికులు స్వచ్ఛ సేవకులకు సెలవు లేదా? అంటూ అయ్యో పాపం అన్నారు.

పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్‌టౌన్, జనవరి 26: న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యం, కూడలి రాంప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని జ్యోతినగర్ పార్కులో జాతీయ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ ఏజెంట్‌కు ఎలక్ట్రికల్ బైక్ సబ్సిడీలో ప్రభుత్వం అందించాలన్నారు. ఇన్సూరెన్స్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. మహారాష్ట్రలో ఉన్న పథకాలను ఇక్కడ అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కోశాధికారి ఉప్పు రాజేందర్, పెద్దిలక్ష్మీనారాయణ, పచ్చునూరి రాజేందర్, సాయికృష్ణ, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

రేపు ఉదయ సాహితి ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ లీగల్, జనవరి 26: ఉదయ సాహితి సంస్థ ఆవిర్భావ దినోత్సవం వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఈనెల 28న ఆదివారం నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఎర్రం రాజారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు. ఇందులో ప్రథమ బహుమతి హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి సుజాత, ద్వితీయ బహుమతులు మంచిర్యాలకు చెందిన రాజేశ్వరరావు, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మాడురి అనిత చరణ్, తృతీయ బహుమతులు కరిమల జిల్లా చెందిన అశోక్, మచ్చ విజేందర్, నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన అరుణ్ కుమార్‌కు వచ్చాయన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు

● రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి



బైక్ ర్యాలీ చేపడుతున్న కార్మిక సంఘాల నాయకులు

గణేశ్‌నగర్, జనవరి 26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరికాదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్‌కేఎం పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం నుంచి గీతభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ణ వెంకటరెడ్డి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్రం విధానాలు కార్పొరేటు, మతోన్మాద శక్తులకు ఊతం ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించారని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నామని చెప్పిన కేంద్రం మళ్లీ వాటిని అమలు చేసేందుకు యత్నిస్తోందని చెప్పారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తగ్గించిన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారం మోపుతుందన్నారు. ఒకవైపు కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేకవిధానాలను దూకుడుగా అవలంబిస్తూ మరోవైపు ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా ప్రజల మధ్య కులాలు , మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను పక్కదారి పట్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ఇంకా పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిర ప్రతిష్ట పేరుతో ముందుకు వస్తుం దన్నారు. కేంద్ర విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి కేదారి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్, వడ్ల రాజు, కేపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదవ్ టేకుమల్ల సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సృజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో సంబరాలు



స్వీట్లు పంచుతున్న నాయకులు

గణేశ్‌నగర్,జనవరి 26: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ, జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉద్యమకారులకు సరైన గౌరవం గత సర్కార్ ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా సర్కార్ ఉద్యమకారులను గుర్తించి కోదండరాంకు ఎమ్మెల్సీ బాధ్యతలు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ బండి చంద్రశేఖర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వెంకట మల్లయ్య, తెలంగాణ జేఏసీ కోఆర్డినేటర్, కో చైర్మన్ పెంచాల శ్రీనివాస్, మాడుగుల రాములు ,అధికార ప్రతినిధులు అంజనేయరావు, మహమ్మద్ ఫయాజ్, అలీ, మార్వాడి సుదర్శన్, నాయకులు ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ కుమారస్వామి , తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్ సింగ్,కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

మానకొండూర్, జనవరి 26: మానకొండూర్ మండలంలోని బోరగుట్ట సమీపంలో వద్ద శుక్రవారం రాత్రి విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. హనుమకొండకు చెందిన శ్రీపాల్‌రెడ్డి అనే వ్యక్తి కుమరం భీం జిల్లా సిర్పూర్-కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని మంచిర్యాల నుంచి హనుమకొండకు కారులో వెళుతుండగా మార్గమధ్యలో ముందుటైరు పేలింది. దీంతో కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. కాగా శ్రీపాల్‌రెడ్డి సురక్షితంగా బయటపడ్డారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధులు మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 26 : కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్, నగునూర్‌లలో శుక్రవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధులు మరణించారని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదాల్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన బావు ఎల్లయ్య(72), ఆలకుంట సాయిలు(68)లు తీవ్రగాయాలతో ప్రమాదస్థలంలోనే దుర్మరణం చెందారు. సింగరేణిలో పనిచేసి పదవీవిరమణ పొందిన బావు ఎల్లయ్య, అతని బార్య టీవీఎస్ ఎక్సెల్‌పై గురువారం కొలనూరు నుంచి కరీంనగర్ శివారులోని కృష్ణనగర్‌లో తన కొడుకు బావు తిరుపతి ఇంటికి వచ్చా రు. శుక్రవారం తిరిగి కొలనూరుకు ద్విచక్రవాహనంపై ఇద్దరు వెళుతుండగా కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్ కెనాల్ వద్ద రాజీవ్‌రహదారిపై వెనుక నుంచి సిమెంట్ కంటైనర్ ఢీకొట్టి ఎల్లయ్యపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. మృతుడి కొడుకు తిరుపతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అలాగే కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌కు చెందిన ఒడ్డెర కూలీ అయిన ఆలకుంట సాయిలు శుక్రవారం ఉదయం టీ తాగేందుకు ప్రతిమ ఆసుపత్రి వద్దకు వెళుతుండగా జూబ్లీనగర్ క్రాస్‌రోడ్ వద్ద వెనుక నుంచి ఐషర్ వ్యాన్ ఢీకొట్టగా రెండు కాళ్లకు, పొట్టభాగంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొండచిలువ



చనిపోయిన కొండచిలువ

ఎల్లారెడ్డిపేట, జనవరి 26: ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి శుక్రవారం కొండచిలువ ప్రత్యక్షమైంది. విద్యార్థులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న భజరంగ్ యువజన సంఘం సభ్యులు చేరుకుని కొండచిలువను హతమార్చారు. దాంతో ఊపిరి పీల్చుకున్నారు. ధైర్యంతో కొండచిలువను చంపేసిన యువకులను స్థానికులు అభినందించారు. పాఠశాల ఆవరణలో నర్సరీ కొనసాగుతుండడం వల్ల పాములు, విష పురుగులు సంచరిస్తున్నాయని సభ్యులు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. నెల రోజుల కిందట పాఠశాల తరగతి గది కిటికి వద్దకు రెండు మీటర్ల పొడవు ఉన్న పాము వచ్చిందని తెలిపారు. తరుచు పాములు వస్తుండడంతో విద్యార్థులు భయంతో బిక్కుబిక్కుమంటు పాఠాలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల ఆవరణలో ఉన్న నర్సరీని వేరే ప్రాంతానికి తరలించి విద్యార్థులకు విష ప్రాణుల నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి మైలారం మల్లికార్జునస్వామి జాతర



మైలారంలోని మల్లికార్జున స్వామి ఆలయం

గన్నేరువరం, జనవరి 26: మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జాతర మహోత్సవాలను నిర్వహించ నున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ వరాల పర్శరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి స్వామివారి పల్లకి సేవ, ఒగ్గు కళాకారులచే ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఆదివారం పెద్ద పట్నాలు, స్వామివారి కల్యాణం, అభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

డెంగీతో వార్డు సభ్యురాలి మృతి


సరిత(ఫైల్)

మానకొండూర్, జనవరి 26: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు అమ్మిగల్ల సరిత (34) డెంగీ వ్యాధితో గురువారం రాత్రి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సరిత గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో కొంత కాలంగా వంట చేస్తోంది. వారం రోజుల క్రితం తీవ్రమైన జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. నెల రోజుల క్రితం మృతురాలి అత్తమ్మ మల్లమ్మ అనారోగ్యంతో మరణించింది. ఒకే ఇంటిలో ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. సరితకు భర్త, ఇద్దరు కుమార్తెలు, 14నెలల కుమారుడు ఉన్నారు.

కోడి కోసమని వెళ్లి..
కనిపించకుండా పోయిన భక్తుడు


పెద్ద శ్రీనివాస్, దోర్నాల సమ్మయ్య

వేములవాడ, జనవరి 26: బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం ముందు కోయడానికి కోడి తీసుకువస్తానంటూ వెళ్లిన ఓ భక్తుడు కనిపించకుండా పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో కొద్ది వారాలుగా వేములవాడకు భక్తులు పోటెత్తు తున్నారు. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాస్ (45) సరిత దంప తులు కుటుంబ సమేతంగా ఈనెల 21వ తేదీన వేములవాడకు వచ్చారు. రాజన్నను దర్శించుకొని 22వ తేదీన బద్దిపోచమ్మ ఆలయం వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకునేందుకు సిద్ధమయ్యారు. అమ్మవారి మొక్కు కోసం కోడిని తీసుకు వస్తానని వెళ్లిన శ్రీనివాస్ కనిపించకుండా పోయాడు. దీంతో భార్య సరిత శుక్రవా రం వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త 5.6 ఫీట్ల ఎత్తు, బక్క పల్చగా కోలముఖం, తెలుపు రంగులో ఉంటాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని జంగిడి గ్రామానికి చెందిన దోర్నాల సమ్మయ్య అనే 45 సంవత్సరాల వయస్సు ఉన్న అతను రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో ఈనెల 22న అదృశ్యమయ్యాడని అతడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండు కేసులను దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు.

ఎనిమిది మంది జీవిత ఖైదీల విడుదలకు సిద్ధం

కరీంనగర్ క్రైం, జనవరి 26: వివిధ నేరాల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవితఖైదు అనుభవిస్తూ, అనారోగ్యం, వృద్ధాప్యం, ఇతర సమస్యలతో బాధపడుతున్న ఖైదీల శిక్ష కాలాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 231 మంది ఖైదీలను ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేయనుండగా కరీంనగర్ జిల్లా జైలు నుంచి ఎనిమిది మంది జీవిత ఖైదీలు విడుదల కానున్నారు. 10 సంవత్సరాల శిక్షాకాలం పూర్తి అవటంతోపాటు నాలుగు సంవత్సరాల రెమిటేషన్ కలిగిన ఖైదీలు విడుదలకు అర్హులు. ఈ అర్హత కింద జిల్లా జైలులో ఎనిమిది మంది ఖైదీలు శనివారం విడుదల కానున్నారు. విడుదల కానున్న ఏడుగురు జీవితఖైదీల్లో ప్రస్తుతం ఏడుగురు ఖైదీలు ఓపెన్ జైలు పెట్రోల్‌బంక్‌లో పనిచేస్తుండగా మరొక ఖైదీ వృద్ధాప్యంతో జైలులోనే ఉంటున్నాడు. విడుదల జాబితా సిద్ధమైనప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా అందకపోవటం, జైలు సమయం కూడా ముగియటంతో శుక్రవారం విడుదల కాలేకపోయారు.

సుల్తానాబాద్ స్వప్న కాలనీలో చోరీ

సుల్తానాబాద్, జనవరి 26: సుల్తానాబాద్ పట్టణంలోని స్వప్న కాలనీలో గురువారం రాత్రి శివరాత్రి శోభారాణి ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం బీరువాలో దాచిపెట్టిన బంగారం, నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంట్లో సీసీ కెమెరాలు ఉన్నా ఆధారాలు దొరకకుండా ఉండేందుకు హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏసీపీ ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో సీఐ జగదీష్, ఎస్ఐ విజేందర్‌లు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో శుక్రవారం దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. శోభారాణి కుమారుడు రఘు సింగపూర్‌కు వెళ్లాడని, అతను వస్తే బంగరం, నగదు ఎంత పోయాయో వివరాలు తెలుస్తాయని శోభారాణి పోలీసులకు తెలిపారు.

ఉపకాలువలో మృతదేహం లభ్యం

ఎలిగేడు, జనవరి 26 : మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి, ముప్పిరితోట గ్రామ శివారులోని డి-86 ఉపకాలువలో 50-55 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. గుండ్రని మొఖం, బ్లూ కలర్ నిక్కర్ ధరించి ఉన్నాడని ఈ వ్యక్తి సంబంధించి వివరాలు జూలపల్లి ఎస్సై ఫోన్ నంబర్ 8712656513కి తెలియజేయాలని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


భైర శేఖర్(ఫైల్)

కరీంనగర్ క్రైం, జనవరి 26: కరీంనగర్ మానేరు బైపాస్‌రోడ్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భైర శేఖర్(22) అనే యువకుడు మృతి చెందాడు. కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి ధర్మారం మండలం చామనపల్లికి చెందిన శేఖర్ కొంత కాలంగా కరీంనగర్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటూ ఇక్కడే కూలీ పనిచేస్తూ జీవిస్తున్నాడు.. శేఖర్ మరో ఇద్దరు స్నేహితులు కలిసి మూడు ద్విచక్రవాహనాలపై ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో జెండా ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పనికి వెళుతుండగా ఐటీ టవర్ మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి కిందపడిన శేఖర్‌కు తలకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గంజాయి పట్టివేత


నిందితుల అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్‌రావు

కరీంనగర్ క్రైం, జనవరి 26: కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం రేకుర్తి షేక్‌ఖాన్‌నగర్‌లో జరిపిన దాడుల్లో 703 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. గంజాయితో దొరికిన సమీర్‌భేగ్, షేక్ రిజ్వాన్, రహీం చావూస్‌లపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసీం, కమలాకర్, కమాలుద్దీన్, సంతోష్ పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

వేములవాడ టౌన్, జనవరి 26: తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గీతకార్మికుడు జారి పడిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనాయపల్లి 13వ వార్డులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డమీది లస్మయ్య అనే వ్యక్తి తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో లస్మయ్యకు తీవ్రగాయాలు కాగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు కౌన్సిలర్ గడ్డమీది లావణ్య శ్రీనివాస్ తెలిపారు.

ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలుచేయాలి

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

భగత్‌నగర్, జనవరి 26: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలుచేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కరీంనగర్ జిల్లా శాఖ రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల జీవితాలను చిన్నాభిన్నం చేసిన 317 జీవోను సవరిస్తారా లేదా స్పష్టం చేయాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లులేక ప్రభుత్వ పాఠశాలలు దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. ఉద్యోగులకు డీఏలు చెల్లించడంతో పాటు కొత్త పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలుచేయాలన్నారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పునర్ వైభవం, పునర్‌నిర్మాణం కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం అహర్నిషలు కృషిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, సరెండర్‌లీవులు, జీపీఎఫ్, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని, రైతు బంధు నిధులు ఆపి ఈ నెల ఉద్యోగులకు జీతాలు చెల్లించిందని వివరించారు. పార్లమెంట్ ఎన్ని కల తర్వాత ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ సంగతి అటుంచితే నెలాఖరుకు కూడా జీతాలిచ్చే పరిస్థితి ఉండబోదన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావాలన్నా, రాష్ట్రాని కి కేంద్రం నిధులు ఇవ్వాలన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తపస్ అధ్యక్ష, కార్య దర్శులు కట్టా రాజేశం, అన్నమనేని తిరుపతిరావు, అంబటి వెంకన్న, వెంకటరమణారావు, శ్రీనివాస్, సుధాకర్, రామస్వామి, కృష్ణ, గోపాల్, ఉదయ్‌కిరణ్ రావు నర్సింహారెడ్డి, ప్రభాకర్, శశిధర్‌రెడ్డి, వాసు, వి రాధిక పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో పోటెత్తిన భక్తులు


క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

వేములవాడ, జనవరి 26: దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం శుక్రవారం నాడు భక్తులతో పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. బాలాత్రిపురాసుందరీదేవి అమ్మవారి ఆలయంలో కుంకుమపూజ. కళాభవన్‌లో స్వామివారి నిత్యకల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. దీంతో భక్తులు నందీశ్వరుడి విగ్రహం వద్ద నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర సమీపిస్తున్న తరుణంలో గత కొద్ది వారాలుగా ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు సుమారు 50 వేలకు పైగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడిపోయింది. కోడె ముక్కుల చెల్లింపు కోసం భక్తులకు కనీసం నాలుగు నుండి ఐదు గంటలకు పైగా సమయం పట్టింది. స్వామివారి సర్వ దర్శనం కోసం నాలుగు గంటల సమయం అవసరమైంది. వసతి గదులు దొరకకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. ప్రైవేటు అద్దె గదుల యజమానులు గదుల అద్దెను రెండు నుంచి మూడింతలు పెంచి ఇష్టారాజ్యంగా భక్తులను దోచుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

శివదీక్షలు ప్రారంభం

వేములవాడ, జనవరి 26: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవ స్థానంలో శుక్రవారం శివదీక్షలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు దాదాపు 300 మంది భక్తులు శివదీక్ష స్వీకరించారు. నుదుటన విభూతి, కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివ మాల ధారణ గావించారు. ప్రతియేటా శివరాత్రి ముందు శివుడి మాలధారణ చేసి, శివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో మాల విరమణ చేయడం రాజన్న క్షేత్రంలో ఆనవాయితీగా వస్తోంది. స్వీకరించిన స్వాముల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురుస్వాములు వాసాలమర్రి గోపి, తమ్మల సంతోష్, జంగేటి సంజీవ్, మచ్చ కిషన్, రాపల్లి శ్రీధర్, మ్యాన శ్రీనివాస్ పాల్గొన్నారు.


శివ దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

పశు వైద్యాధికారులకు ముగిసిన శిక్షణ

సుభాష్‌నగర్, జనవరి 26: పాడి పశువుల పునరుత్పత్తిలో మెళకువలకు సంబంధించిన పశు వైద్యాధికారులు శిక్షణ ముగిసినట్లు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ లింగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో ఆరు రోజులు తరగతి గదిలో మూడు రోజులపాటు తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి, సాయిబుపల్లి, రామడుగు మండలంలోని రంగసాయిపల్లి, దత్తోజీపేట, సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల, కదంబపూర్, గ్రామాల్లో ఉచిత గర్భకోశ నివారణా శిబిరాలను నిర్వహించి, వైద్యుల నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా పెంపొందించారు. కార్యక్రమంలో డాక్టర్ జీవికె శర్మ, డాక్టర్ శర్మ, డాక్టర్ ఎస్‌పీ రెడ్డి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ఎం కోటేశ్వర్‌రావు, డాక్టర్ సాయిచైతన్య, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

కళారంగంపై వివక్ష సరికాదు

- వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు కృపాదానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాల ప్రదానంలో భాగంగా జిల్లా యంత్రాంగం వివక్ష చూపిందని, సాంస్కృతిక, సాహితీ, క్రీడా రంగాలకు చెందిన వ్యక్తులను విస్మరించడం సరికాదని రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు జి కృపాదానం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు అవార్డులిస్తుంటే ప్రత్యేక మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉన్న ఈ శాఖకు సంబంధించిన ఒక్కరికి కూడా వేడుకల్లో ప్రశంసాపత్రం ఇవ్వక పోవడంపై కళాకారులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి న కవులు, కళాకారులు, క్రీడాకారులను ఇకనైనా గుర్తించాలని తెలిపారు. గడ్డం సమ్మయ్య, కొండప్పలకు పద్మశ్రీ రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిని గుర్తించడం అభినందనీయమని తెలిపారు.

కేశవులు సేవలు చిరస్మరణీయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్


నాన్నకు ప్రణతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విప్, ఎమ్మెల్యే అడ్లూరి

ధర్మపురి, జనవరి 26: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి, మంత్రిగా ప్రజలకు అందించిన కేవీ కేశవులు సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, దివంగత కేవీ కేశవులు శత జయంతి సందర్భంగా కూతురు డాక్టర్ కేవీ ప్రణతి రచించిన నాన్నకు ప్రణతి అనే పుస్తకాన్ని శుక్రవారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేశవులు గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఇక్కడే పుట్టి పక్క జిల్లాలో ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత జౌళి శాఖ మంత్రిగా పని చేసి ఈ ప్రాంతాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నాట్యమండలి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, కేవీ కేశవులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేవీ మురళీధర్, ప్రధాన కార్యదర్శి రోహిత్, రిటైర్డ్ జడ్జి కె. రాజన్న, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, శ్రీ లక్ష్మీ నరసింహ నాట్యమండలి కార్యదర్శి కొరిడె నరహరి తదితరులు పాల్గొన్నారు.

●కర్నె అక్కపెల్లి కళ్యాణ మండపంలో కేవీ కేశవులు శత జయంతి సంద ర్భంగా స్థానిక కళాకారులచే శుక్రవారం నిర్వహించబడిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. లక్ష్మీ నరసింహ నాట్యమండలి కార్యదర్శి, ప్రముఖ సంగీత విద్వాంసులు కొరిడె నరహరి, ప్రముఖ గాయకులు గుండి శంకర్‌శర్మ, పాలెపు చంద్రమౌళి, పాడిన శాస్త్రీయ సంగీతం శ్రోతలను అలరించాయి.

● చివరి ఆయకట్టు వరకు సాగునీరు

గొల్లపల్లి: ధర్మపురి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీ టిని అందిస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదని, కాలువలో పూడికతీత పేరుకుపోయిందని పలువురు లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాఘవపట్నం గ్రామంలోని కాకతీయ డి-64 కెనాల్‌ను శుక్రవారం లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. పలు చోట్ల తూముల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయిన దిగువ ప్రాంతాలకు అడ్డుగా నిలువడంతో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి తన సొంత ఖర్చులు వెచ్చించి జేసీబీతో తూముల వద్ద చెత్తను తీసివేయించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధర్మపురి తలాపున గోదావరి నది ఉన్నా ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందని పరిస్థితి ఉండేదని, కెనాల్స్ ద్వారా నీరందించే సౌకర్యం ఉన్నప్పటికీ గత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు అందలేదన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంను కలిసి వివరించామన్నారు. సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, శ్రీరాములపల్లె ఎంపీటీసీ లంబ ధనవ్వలక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

ఐదుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

గంభీరావుపేట, జనవరి 26: వరుస దొంగతానాలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ. 40 వేల నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితులైన కామారెడ్డి జిల్లా నారాయణపూర్‌కు చెందిన పూడెం అరుణ్‌కుమార్, ఆర్మూర్‌కు చెందిన బోడమీది రవి, గాంధారికి చెందిన గాయిని షైనయ్య, గులుసు లింగం, కామారెడ్డికి చెందిన కలీం అహ్మద్‌ను పెద్దమ్మ స్టేజీ వద్ద పట్టుకున్నట్టు సీఐ తెలిపారు. నిందితులు మండల పరిధిలోని ముస్తాఫనగర్, దమ్మన్నపేట గ్రామాల్లో ఉన్న ఐడియా, బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లలోని బ్యాటరీలను గతేడాది డిసెంబరు 16న దొంగలించారని పేర్కొన్నారు. నారాయణపూర్‌కు చెందిన అరుణ్‌కుమార్ గతంలో బీఎస్ఎన్ఎల్ కంపెనీలో సూపర్ వైజర్‌గా పనిచేశారన్నారు. అరుణ్‌కుమార్ మిగతా నిందితులను కలుపుకుని ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడేవాడని తెలిపారు. దోచుకున్న వస్తువులను కామారెడ్డిలోని కలీం అహ్మద్ అమ్మేవారని వెల్లడించారు. ఐడియా, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది ఫిర్యాదుతో దొంగతనాలకు పాల్పడ్డ వారికి కోసం ఇటీవల గాలింపు మొదలు పెట్టామన్నారు. శుక్రవారం పెద్దమ్మ స్టేజీ వద్ద పట్టుకున్నామని, గాందారికి చెందిన మరో నేరస్తుడు మ్యాతరి సాయిలు పరారీలో ఉన్నాడని చెప్పారు. నిందితులు గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడగా, వారి నుంచి లక్షా 50 వేలు, 72 బ్యాటరీలు, దొంగతనానికి ఉపయోగించిన కారును, టాటా ఏసీ ఆటోను అక్కడి పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వీరు కామారెడ్డి జిల్లాలో 10 కేసుల్లో నిందితులని, ఇప్పటి వరకు పాల్పడిన దొంగతనాలను ఒప్పుకున్నారని వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సై రాంమోహన్, సిబ్బంది ఉన్నారు.

భూకబ్జా కేసు.. నిందితులకు రెండోసారి పోలీసు కస్టడీ

- కార్పొరేటర్ భర్తపై సీఎం ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు

కరీంనగర్ క్రైం, జనవరి 26: భూకబ్జా, దౌర్జన్యం, బెదిరింపుల కేసులో అరెస్టు అయి కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న 12వ డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, బీఆర్ఎస్ నాయకుడు చీటి రామారావులను కస్టడీకి ఇవ్వాలంటూ కరీంనగర్ కోర్టులో పోలీసులు పిటిషన్ సమర్పించగా 24 గంటల పోలీసు కస్టడీకి ఇస్తూ గురువారం సాయంత్రం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తోట రాములు, చీటి రామారావులను శుక్రవారం ఉదయం పోలీసులు కస్టడీకి తీసుకుని ఠాణాకు తరలించారు. అక్కడే రోజంతా విచారణ జరిపినట్లు తెలిసింది. ఒకే వ్యక్తి పేరిట 170 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ డాక్యుమెంట్లు ఎవరైనా పెద్దలకు సంబంధించి బినామీగా ఆ వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ అయ్యాయా అనే కోణంలో పోలీసులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. భారీసంఖ్యలో డాక్యుమెంట్లు లభించటంతో దీనిని ఆదాయపన్నుశాఖ అధికారులకు కూడా పంపించనున్నట్లు తెలుస్తోంది. కాగా పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరిని శనివారం ఉదయం జైలుకు తరలించనున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తిలో కొందరు భూకబ్జాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ దుర్గం మనోహర్ అనే వ్యక్తి శుక్రవారం హైదరాబాద్ సీఎం దర్బార్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎస్సారెస్పీ భూమిలో ఒక ఉపాధ్యాయుడు భవనం నిర్మించుకోగా అతనికి కొందరు ప్రభుత్వ అధికారులు సహకరించారని తెలిపారు. ఒక కార్పొరేటర్ భర్త స్థానిక ప్రభుత్వ భూమిని కొంత కబ్జా చేశాడని, ఆయనకు మరో అధికారి సహకరించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరికొందరు కూడా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వీటన్నింటిపై విచారణకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

● ఎమ్మెల్సీ కవితపై జీవన్‌రెడ్డి ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల టౌన్, జనవరి 26: మరొకరిపై ఆరోపణలు చేసే ముందు కేసుకు సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జీవన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాలలో పర్యటించిన కవిత వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ మాట్లాడాన్ని పూర్తిగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రాజ్యామా... ఖాకీల రాజ్యమా అని ఇష్టం వచ్చినట్లు కవిత మాట్లాడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామంలో మూడు నెలల క్రితం జరిగిన సంఘటనలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడగా మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముగ్గురు వ్యక్తులతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. పోలీసుల నిర్లక్ష్యంతో కేవలం ముగ్గురు వ్యక్తులను మాత్రమే అరెస్టు చేసి సర్పంచ్ పారిపోయినట్లు కోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. సర్పంచ్ మాత్రం గ్రామంలోనే ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికి పోలీసులు అరెస్టు చేయలేదన్నారు. ఇదేనా బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవలంభించిన ఫ్రెండ్లీ పోలీస్ విధానం అని కవితను ప్రశ్నించారు. మూడు నెలల అనంతరం సర్పంచ్‌ను అరెస్టు చేసి జైలుకు పంపితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కక్ష పూరిత వ్యవహారం ఏముందని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్త జైలుకు వెళితే పరామర్శించడం నాయకులుకు సహజమే అయినప్పటికి, హబ్సీపూర్ ఘటనలో చెతికి అందిన కుమారుడు బలవన్మరానికి పాల్పడితే ఆ తల్లి గుండె ఎంత విలవిల్లాండిదో అని ఎందుకు ఆ తల్లిని కవిత పరిమార్శించలేదన్నారు. జాగృతి అనే గొప్ప స్వచ్ఛంద సంస్థకు అధ్యక్షురాలుగా, మహిళాగా, తల్లిగా నీకు పరామర్శించే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. రాజకీయ కోణంలో ఆలోచించవద్దని మానవీయ కోణంలో ఆలోచించాలని కవితకు హితవు పలికారు. హబ్సీపూర్ ఘటనలో పోలీసులు విచారణ వేగవంతం చేస్తే అసలు ఆ యువకుడు బలవన్మరణానికి పాల్పడేవాడే కాదన్నారు. దీనికి పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని, ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ప్రత్యేక లేఖను రాయనున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, యాదాద్రి పవర్ ప్లాంట్ ఇలా ఎన్నో అవినీతిలను వెలక్కితీసి మాట్లాడడం తప్పా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 40 రోజుల్లోనే బీఆర్ఎస్ నాయకులకు ఇంత ఉలిక్కిపడడం దేనికేనన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయన్నారు. 2014కు పూర్వం బీఆర్ఎస్ నాయకుల స్థితి గతులు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంపద ఎలా వచ్చాయో అన్ని బయటకు వస్తాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, ముస్కు దామోదర్ రెడ్డి, గాజెంగి నందయ్య, జున్ను రాజేందర్, శీలం సురేందర్, చాంద్ పాషా, రాధాకిషన్ రావు, విజయ లక్ష్మి, అనిత, సరిత, రమణ, బండ శంకర్, గాజుల రాజేందర్, తురగ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.


కోర్టులో జాతీయ జెండా ఎగురవేస్తున్న జిల్లా జడ్జి ప్రేమలత


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్


జెండా వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ గౌతమి


జెండా ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

మువ్వన్నెల జెండా రెపరెపలు

● ఘనంగా గణతంత్ర దినోత్సవం

సిరిసిల్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా కోర్టులో జిల్లా జడ్జి ప్రేమలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ భవనంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్‌మహాజన్ జెండా ఎగురవేశారు. జిల్లా కేంద్రంలో జడ్పీ ఆవరణలో సీఈవో గౌతంరెడ్డి, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో ఆనంద్‌కుమార్, సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్, సీడీపీవో అలేఖ్య, సెస్ ఎండీ సూర్యచందర్‌రావు, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండల సత్యం, చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, చేనేత జౌళి శాఖ ఏడీ సాగర్ ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. టౌన్‌క్లబ్‌లో అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు జయంత్, పోలీస్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విశ్రాంత ఉద్యోగులు సంఘం భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు బలరాంలు విశ్రాంత భారత సైన్యంలోపనిచేసిన వారిని సన్మానించారు. వేడుకల్లో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, గాంధీచౌక్ వద్ద సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తెలంగాణ భవనం ఎదుట బీఆర్‌ఎస్ జిల్లా అధక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సీపీఐ కార్యాలయం ఎదుట జిల్లా కార్యదర్శి గుంటి వేణు, టీటీడీపీ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చేనేత విగ్రహం వద్ద సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్ జెండా ఎగరవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.

● రోడ్డు రవాణా శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రవాణాశాఖ జిల్లా అధికారి కొండల్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ జయ ప్రకాష్‌నారాయణ, పార్థసారధిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శైలజ పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణంలోని డీఐఈవో కార్యాలయంలో డీఐఈవో సీహెచ్ చింతల మోహన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దిడ్డి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, తిరుపతి, రాజ్‌కుమార్, రాజురెడ్డి, రామయ్యశర్మ, శ్యాంకుమార్, రాధ, గణేష్, ఎం.శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణంలో బీజేపీ కార్యాలయం ఎదుట పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక బీవైనగర్‌లో వార్పిన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను యూనియన్ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం ఎగురవేశారు.

● సిరిసిల్ల అర్బన్ పరిధిలోని గ్రామాల్లో కౌన్సిలర్లు పోచవేని సత్య, పాతూరి రాజిరెడ్డి, బొల్గం నాగరాజుగౌడ్, కల్లూరిలత, చెన్నమనేని కీర్తి, లింగంపల్లి సత్యనారాయణ, బుర్ర లక్ష్మీ, యువజన సంఘాలు, అంబేద్కర్ సంఘాల వద్ద నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సర్దాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో కార్యదర్శి, పెద్దూర్ సింగిల్ విండోలో చైర్మన్ జీల కిషన్ యాదవ్ జెండా ఎగురవేశారు. చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ సంఘం సభ్యులు రూ.30వేల విలువైన వాటర్ ప్యూరిఫయిర్ మిషన్‌ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనమాల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొన్నారు. రాజీవ్‌నగర్‌లో కౌన్సిలర్ బుర్రలక్ష్మీశంకరయ్య ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, నరేష్, రాము, అజయ్, గౌతం, అంజి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలంలో ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, సిరిసిల్ల, నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు బండి దేవదాస్, కొడూరి భాస్కర్‌గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంజనేయులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, టీడీపీ, కుల సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ పడిగెల మానస రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సెస్‌డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంజీవ్, ప్యాక్స్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్ బాగ్యలక్ష్మి, ఎంపీటీసీ నర్సయ్యయాదవ్, తహసీల్దార్ జావెద్‌అహమ్మద్, ఎంపీడీవో మీర్జా, ఎస్సై సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ అధ్యక్షుడు ఎల్లోజి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వినయ్‌కుమార్, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు భూమయ్య కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

ముస్తాబాద్: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆయా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీపీ శరత్‌రావు, జడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శీనివాస్, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌రావు, తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ అన్నంరాజేందర్‌రెడ్డి, తన్నీరు బాపురావు, సర్పంచులు కిషన్‌రావు, గౌతంరావు, సుమతి, ఆయా పార్టీల అధ్యక్షులు సురేందరావు, నర్సింహరెడ్డి, బాల్‌రెడ్డి, రాజు, అంజాగౌడ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలో తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో చిరంజీవి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్, ఏవో భూమిరెడ్డి, ఇన్‌చార్జి ఎంఈవో రఘుపతి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్లు కృష్ణారెడ్డి, సుధీర్‌రావు, అల్మాస్‌పూర్‌లో వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచులు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో క్రీడాపోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, వైస్ ఎంపీపీ భాస్కర్, ప్యాక్స్ చైర్మన్లు కృష్ణారెడ్డి, సుధీర్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతిబాబు, ఎస్సై రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు, ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు తోపాటు ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఎగుర వేశారు. కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగుర వేశారు. సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ కరుణ, జడ్పీటీసీ విజయ, సెస్ డైరెక్టర్ నారాయణరావు, వైస్ ఎంపీపీ లత, తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. సింగల్‌విండో వైస్ చైర్మన్ రామాంజనేయులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ హైమద్, సీఈవో రాజిరెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ ఉమారాణి, ఎస్సై రమేష్, ఎంపీడీవో నరేష్ కుమార్, సెస్ ఏఈ స్రవంతి, ఎంపీపీ మాలోతు భూల, సెస్ డైరెక్టర్ మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

వేములవాడలో..

వేములవాడ: వేములవాడలో సీనియర్ సివిల్ జడ్జి రవీందర్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కరుణాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మజ, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌చారి, సబ్ రిజిస్ట్రార్ సురేంద్ర బాబు, సెస్ ఏఈ సిద్దార్థ్ ఆయా కార్యాలయాలు, కళాశాలల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాజన్న ఆలయం ఎదుట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మున్నూరుకాపు నిత్య అన్నదాన సత్రంలో కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, లయన్స్ క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు మారం కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ టౌన్: వేములవాడ మార్కెట్ యార్డులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెండా వందనం చేశారు. తహసీల్దార్ మహేష్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, నాంపల్లి చైర్మన్ సల్మాన్‌రెడ్డి ఎంపీపీ వజ్రవ్వ, జడ్పీటీసీ రవి గణ తంత్ర వేడుకలకు హాజరయ్యారు. తిప్పాపూర్‌లోని లయన్స్ క్లబ్ భవన్‌లో అధ్యక్షుడు మారం కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జెండావందనం చేశారు.

కోనరావుపేట: కోనరావుపేటలో తహసీల్దార్ విద్యాప్రకాశరావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఎస్సై అంజనేయులు, ఎంఈవో దూస రఘుపతి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు.

చందుర్తి: మండలంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఎస్సై వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సంపత్, పశువైద్యశాల వైద్యాధికారి నితిన్ కుమార్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం రజిత, సర్పంచ్ సిరికొండ ప్రేమలత ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు శంకర్, పీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ, బీఆర్‌ఎస్, బీజేపీ జెండా గద్దెల వద్ద మ్యాకల ఎల్లయ్య, పోంచెట్టి రాకేష్, పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శంకర్, ఎస్సై అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, సర్పంచ్ అల్లురి మానస, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కమాలాకర్, కేజీబీవీలో ఎస్‌వో వనిత, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు ఆయా కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీపీ స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ మీనయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, ఉప సర్పంచ్ గంగమల్లయ్య పాల్గొన్నారు.


రాజన్న ఆలయ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న ఈవో


సిరిసిల్లలో జెండా ఎగురవేస్తున్న ఆది శ్రీనివాస్


జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి


వేములవాడలో జెండా వందనం చేస్తున్న ఆది శ్రీనివాస్


బెటాలియన్‌లో ప్రశంస పత్రాలను అందజేస్తున్న కమాండెంట్


గంభీరావుపేటలో జెండా ఎగురవేస్తున్న రవీందర్‌రావు


జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


వేములవాడలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రతాప రామకృష్ణ

ఉత్తమ సేవలకు 'ప్రశంస'

సిరిసిల్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 153 మంది ఉద్యోగులకు శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసపత్రాలను అందజేశారు. ప్రశంస పత్రాలు అందుకున్నవారిలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్‌తోపాటు బి.గంగయ్య, ఎస్. శ్రీనివాస్, పి.లక్ష్మీరాజం, పి.బి.శ్రీనివాసచారి, ఎ.రవీందర్, డి.సూర్యప్రకాష్, దశరథం, ఎం.సాగర్, మహమ్మద్ రఫీ, కలెక్టరేట్ పేషీల నుంచి శ్రీకాంత్, నాగరాజు, కార్తీక్, వెంకటరమణ, సమ్మయ్య, వెంకటేష్, కలెక్టరేట్ సిబ్బంది రాంరెడ్డి, శ్రీకాంత్, ముక్తార్, రాజశేఖర్, హరికిషోర్, లక్ష్మణ్, శివకుమార్, శ్రీకాంత్ నారాయణ, రెవెన్యూ శాఖ నుంచి ఎంఎస్ మొయినుద్దీన్, ఎస్.మహేష్, ఆర్.సురేష్, శ్రావణ్‌కుమార్, టి.సంతోష్, శ్యాం, అశోక్, మారుతిరెడ్డి, పోలీస్ శాఖ నుంచి అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, ఎస్బీ డీఎస్పీ రవికుమార్, దస్తగిరి, యాదగిరి, శ్రీకాంత్, పృథ్వీధర్‌గౌడ్, శ్రావణ్, శ్రీలత, రమేష్, సందీప్, మీర్జా భేగ్, అంజయ్య, తిరుపతి, రాజేశ్, ప్రమీల, సురేష్, వెంకటరమణ, రవీంద్రచారి, దాస్, సుధీర్, శ్రీకాంత్, పర్శరాములు, మహేష్, నయూంపాషా, రాజ తిరుమలేష్, కరుణాకర్, జగన్, సంతోష్, గోపాల్, సునీత, శ్రీనివాస్, సత్తయ్య, తిరుపతి, సాయికృష్ణ, సర్వే రికార్డ్ నుంచి రాజేంద్రప్రసాద్, సివిల్ సప్లయ్ నుంచి నవీన్‌కుమార్, సందీప్‌కుమార్, డీఆర్డీవో నుంచి మదన్‌మోహన్, శ్రీనివాస్, పాపారావు, లింగయ్య, వెంకటేష్, వ్యవసాయ, ఉద్యాన, ఫిషరీస్, పశు సంవర్ధక శాఖల నుంచి సురేష్‌రెడ్డి, రమ్య, మదన్‌మోహన్‌రెడ్డి, బి.స్వాతి, సుజాత, ఫయాజొద్దీన్, జౌళి శాఖ నుంచి కొండ సమత, జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ శాఖ నుంచి చిరంజీవి, వెంకటరమణ, వినయ్‌కుమార్, సుధాకర్, సుధాకర్, మహమూద్ అలీ, సయ్యద్ మూబీనుద్దీన్, కృష్ణసాయి, విద్య ఎండోమెంట్ నుంచి వంశీకృష్ణ, లావణ్య ఉస్మానీ, వెంకటేశం, మారుతీరావు, వైద్య ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ గీతాంజలి, సీహెచ్ శ్రీనివాస్, సుల్తానమ్మ, లలిత, లక్ష్మీ, డాక్టర్ సంతోష్, డాక్టర్ సాయికుమార్, అంజన్న, సరస్వతి, అనిల్, డాక్టర్ ప్రణతిరెడ్డి, డాక్టర్ ఎంనవీన్, టి.నాగరాజు, గోపి, భాగ్యలక్ష్మీ, డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ అరుణ్, జనార్దన్, డాక్టర్ శశిప్రభ, మార్కెటింగ్, సంక్షేమశాఖలు, సహకార, ఇంజనీరింగ్, భూగర్భ జల శాఖల నుంచి టి.శ్రీనివాస్, అయోధ్య, చంద్రశేఖర్, కె. నరేష్, రామచంద్రారెడ్డి, చోళేశ్వర్ చారి, అనందిని, బాలకిషన్, సంతోష్‌బాబు, రాజ్‌కుమార్, మంజుల, వంగ విజయ, కె.రవికుమార్, వేణు, అభిషేక్, నాగరాజు, నవీన్, సునీత, ఎల్లయ్య, సురేందర్‌రెడ్డి, అభిలాష్, నాగరాజు, రాజేశం, అటవీ శాఖ, మున్సిపల్ నుంచి మహమ్మద్ అయూబ్‌ఖాన్, బాబురాజు, రవీందర్, పెంటయ్య, బుర్ర నాగరాజు, పర్శరాములు, ప్లానింగ్, ఎక్సైజ్, ట్రెజరీ శాఖల నుంచి పరమేష్, భూక్య రాజు, అబ్దుల్ రసూల్, సయ్యద్ ఆసిఫ్, ప్రశాంతి, అనిల్‌కుమార్, బ్యాంకింగ్ జీవీకే 108, మైనింగ్, రవాణా, మెప్మా, సమాచార శాఖల నుంచి వీరాంజనేయులు, భానుతేజ, రమేష్‌యాదవ్, చేతన్‌కుమార్, సైదులు, చంద్రారెడ్డి, దేవిక, వాసం వెంకటేష్ ఉన్నారు.


ప్రశంస పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్


చంద్రయ్య, అదనపు ఎస్పీ | ఆనంద్‌కుమార్, ఆర్డీవో సిరిసిల్ల | మధుసూదన్, ఆర్డీవో వేములవాడ | నాగేంద్రచారి, డీఎస్పీ,వేములవాడ | గంగయ్య, డిప్యూటీ కలెక్టర్ | దశరథం, డీపీఆర్వో | రవికుమార్, డీఎస్పీ

వెంకటేష్ | చేపూరి శ్రీనివాస్ | రవీందర్ | నక్క శ్రీనివాస్ | లక్ష్మీరాజం | పి.బి. శ్రీనివాసచారి | సాగర్


నాగరాజు | భానుతేజ | వీరాంజనేయులు | కార్తీక్ | వెంకటరమణ | రాంరెడ్డి | హరికిషన్ | షరీఫ్ మొయినుద్దీన్ | శ్రీకాంత్ | ప్రమీల | మదన్‌మోహన్

పాపారావు | సురేందర్‌రెడ్డి | నాగరాజు | రాజేంద్రప్రసాద్ | డి.మమత | డాక్టర్ సాయికుమార్ | డాక్టర్ సంతోష్ | సైదులు | చిరంజీవి | వెంకటేశం

ఎండీ రఫీ | చేతన్‌కుమార్ | నాగరాజు | సుల్తానమ్మ | సీఐ రఘుపతి | రమేష్ | యాదగిరి | పృథ్వీధర్‌గౌడ్ | శ్రవణ్‌యాదవ్ | శ్రీలత | మధుకర్